# Andhra Jyothi

## 800 ఎస్ఐ పోస్టులకు 2 రోజుల్లో నోటిఫికేషన్

అమరావతి, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): ఎస్ఐ ఉద్యోగాల భర్తీకి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు రంగం సిద్ధం చేసింది. రాష్ట్ర పోలీసుశాఖలోని మూడు విభాగాల్లో ఎస్ఐ ఉద్యోగాల భర్తీకి రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయబోతోంది. సివిల్, ఏఆర్, ఏపీఎస్పీ విభాగాల్లో సుమారు 800 మంది ఎస్ఐలను భర్తీ చేయబోతున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి. కానిస్టేబుల్ పోస్టుల్లో నిబంధనలే ఎస్ఐకి వర్తించేలా బోర్డు నిర్ణయం తీసుకుంది.

### తప్పులుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి

కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారు.. ఆయా దరఖాస్తుల్లో తప్పులుంటే సరిచేసుకుని మరో సారి దరఖాస్తు చేయాల్సిందేనని రాష్ట్రస్థాయి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ అతుల్ సింగ్ తెలిపారు. ఈ విషయమై టెక్నికల్ సిబ్బందితో సమావేశమైన బోర్డు ఛైర్మన్ ఈ సమస్యకు మార్గం మరో సారి దరఖాస్తు చేసుకోవడమేనని తేల్చారు.

### పోలీసు పోస్టులు.. కాపులకు ఉచిత కోచింగ్

కానిస్టేబుల్, ఎస్సై పోస్టులకు దరఖాస్తు చేసుకునే కాపు యువతకు ఉచితంగా కోచింగ్ ఇప్పించనున్నట్లు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ తెలిపారు. పది రోజుల్లో ఈ కోచింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని, కాపు యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 'విదేశీ విద్యా దీవెన' పథకం కింద ఇప్పటికే 151 మంది కాపు విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు రాయితీలు ఇచ్చామని తెలిపారు.